ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Districts
సంపుటి - 01 సంచిక -315 పేజీలు - 04 వెల - 06/- సోమవారం17 ఫిబ్రవరి 2025

## నలిగిన ప్రాణాలు



- ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో తొక్కిసలాట.. 18 మంది మృతి
- కుంభమేళా దగ్గర పడుతుండటంతో పెరిగిన రద్దీ
- రైలు కోసం ప్రయాణికులు పోటెత్తడంతో తొక్కిసలాట
- మృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-
న్యూఢిల్లీ రైల్వే స్టేషన్‌లో గత సాయంత్రం జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. మృతుల్లో 10 మంది మహిళలు, ముగ్గురు చిన్నారులు ఉన్నారు. కుంభమేళా ముగింపు దశకు చేరుకుంటుండటంతో సందర్శించేందుకు భక్తులు పోటెత్తడంతో ఈ దుర్ఘటన జరిగింది. మిగతాది 2లో...

## చిక్కిపోయిన చికెన్




### పౌల్ట్రీ రంగాన్ని కుదిపేస్తున్న మహమ్మారి

- తగ్గిన చికెన్, కోడిగుడ్ల ధరలు
- అమాంతం పెరిగిన మటన్ రేటు
- కిలో రూ.1,000 వరకు అమ్మినవ్యాపారులు
- చేపలు, రొయ్యలధరలు పైపైకే..
- మాంసం ప్రియులజేబులకు చిల్లు
- మటన్ షాపులవద్ద బారులు తీరిన జనం
- వెలవెలబోయిన చికెన్‌దుకాణాలు

అమరావతి,ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-
బర్డ్ ఫ్లూ ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో చికెన్ అమ్మకాలు పడిపోయాయి. ఆదివారం పూట కిటకిటలాడే చికెన్ సెంటర్లు మాత్రం వెలవెలబోయాయి. అయినప్పటికీ చికెన్ ధరలు మాత్రం తగ్గకపోవడం గమనార్హం. ప్రతీ ఆదివారం బిజీబిజీగా గడిపే చికెన్ సెంటర్ వ్యాపారులు ఈ వారం ఖాళీగా కనిపిస్తున్నారు. గడిచిన వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బర్డ్ ఫ్లూ భయంతో జనం చికెన్ తినడానికి ధైర్యం చేయడంలేదు. ఆదివారం కావడంతో మటన్, చేపలు కొనుగోలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా బర్డ్ ఫ్లూ రావడంతో చికెన్ ధరలు చతికిలబడ్డాయి. పోనీ ధరలు తగ్గాయి..కదా మంచిగా చికెన్ కొనుగోలు చేసి ఫుల్‌గా తిందామనుకున్న మాంసాహార ప్రియులకూ అవకాశం దక్కలేదు. ఒక వైపు బర్డ్ ఫ్లూ ప్రభావిత ప్రాంతాల్లో చికెన్ షా పులపై ప్రభుత్వం నిషేధం విధించింది. దీంతో రెండు వారాల నుంచి ప్రజలకు చికెన్ అందుబాటులోకి లేకుండా పోయింది. మిగతాది 2లో...



## ఎన్టీఆర్ ను వెండితెరకు పరిచయం చేసిన అలనాటి నటి కృష్ణవేణి కన్నుమూత

**హైదరాబాద్ ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో కన్నుమూసిన నిర్మాత కృష్ణవేణి**

**తెలుగు చిత్రసీమకు గొప్ప గొప్ప కళాకారులను పరిచయం చేసిన వైనం**

**నటిగా, నేపథ్య గాయనిగా, నిర్మాతగా తెలుగు చిత్ర సీమలో గుర్తింపు తెచ్చుకున్న కృష్ణవేణి**

ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-
తెలుగు సినీ పరిశ్రమకు ఎనలేని కీర్తి తెచ్చిపెట్టిన అలనాటి ప్రముఖ నటి, నిర్మాత కృష్ణవేణి (102) కన్నుమూశారు. వయోభార సమస్యలతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కృష్ణవేణి ఆదివారం ఉదయం ఫిల్మ్ నగర్‌లోని నివాసంలో తుది శ్వాస విడిచారు. తెలుగు సినీ పరిశ్రమకు గొప్ప గొప్ప కళాకారులను పరిచయం చేసి గౌరవప్రదమైన నిర్మాతగా ఆమె మంచి గుర్తింపు అందుకున్నారు. మిగతాది 2లో...

## జీబీఎస్ వ్యాధిపై ఆందోళన వద్దు...


**ఇప్పటికే సీఎం సమీక్ష చేశారు: మంత్రి బాలవీరాంజనేయస్వామి**

**ఏపీలో గులియన్ బారే సిండ్రోమ్ కలకలం**

**గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళ మృతి**

**మృతి చెందిన మహిళ స్వస్థలం ప్రకాశం జిల్లా అలసందలపల్లి**

అమరావతి,ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-
గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్)తో గుంటూరులో ఓ మహిళ మృతి చెందింది. మృతి చెందిన మహిళ స్వస్థలం ప్రకాశం జిల్లా అలసందలపల్లి అని గుర్తించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతూ ఆ మహిళ మృతి చెందింది. ఏపీలో జీబీఎస్ కేసులు పెరుగుతుండడంపట్ల ప్రజల్లో భయం నెలకొంది. ఈ నేపథ్యంలో, మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి స్పందించారు. మిగతాది 2లో...



## ప్రతి ఎన్నిక పరీక్ష వంటిదే...

**ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు... నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్**

**ఉభయ గోదావరి, కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు**

**ఫిబ్రవరి 27న పోలింగ్... మార్చి 3న ఓట్ల లెక్కింపు**

**నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం**

అమరావతి,ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-
ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి... ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ,
మిగతాది 2లో...



## రిజిస్టార్ కార్యాలయంలో అవినీతి తిమింగళాలు

- నెలకు లక్షల్లో అక్రమ సంపాదన ●కోట్లకు మించి సబ్ రిజిస్ట్రర్ల ఆస్తులు
- ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ ● కార్యాలయం లో ప్రైవేటు వ్యక్తులదే హవా
- కర్నూలు, కల్లూరు కార్యాలయాల్లో ఇంచార్జ్ సబ్ రిజిస్టార్లు



4లో

## టెక్స్‌టైల్ ఎగుమతుల్ని రూ.9లక్షల కోట్లకు పెంచడమే లక్ష్యం



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-
ఔళి ఉత్పత్తుల వార్షిక ఎగుమతుల్ని 2030 నాటికి ముందే రూ.9 లక్షల కోట్లకు పెంచడం ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని మోదీ ప్రకటించారు. ఢిల్లీలో ఫిబ్రవరి 14 నుంచి 17వ తేదీ వరకు జరుగుతున్న భారత్ టెక్స్ కార్యక్రమానికి మోదీ ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెక్స్‌టైల్ రంగానికి బ్యాంకులు సహకారం అందించాలని, తద్వారా ఉపాధి పెంచేందుకు సహకరించాలని కోరారు. ప్రపంచంలో ఆరో అతిపెద్ద వస్త్ర ఎగుమతిదారుగా ఉన్న భారత్ గతేడాది 7% వృద్ధి నమోదు చేసిందని చెప్పారు. ప్రస్తుతం రూ.3లక్షల కోట్లుగా ఉన్న వార్షిక ఎగుమతుల్ని 2030 నాటికి ముందే మూడింతలు రూ.9లక్షల కోట్లకు పెంచడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై కీలక ప్రకటన చేయనున్న ఏపీ ప్రభుత్వం

**త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు**

**ఈ సమావేశాల్లో సచివాలయ ఉద్యోగులపై ప్రకటన చేసే అవకాశం**

**రేపు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో మంత్రి బాలవీరాంజనేయస్వామి సమావేశం**




3లో

# జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విస్తృతంగా అవగాహన

**ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం**





నంద్యాల క్రైం, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్): రోడ్డు భద్రత పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఎస్‌డిపిఓ ఎం.జావాలి అల్ఫోన్సా మార్గదర్శకత్వంలో ట్రాఫిక్ సిఐ మల్లికార్జున గుప్త, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సహకారంతో ఆదివారం అవగాహన కార్యక్రమం అయ్యలూరు మెట్ట సమీపంలోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 300 విద్యార్థులకు ట్రాఫిక్ ఉల్లంఘనలు, వాటి జరిమానాలు, ప్రమాదాల కారణాలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు చాలా వరకు మానవ తప్పిదాల వల్లనే జరుగుతాయని అన్నిరకాలుగా వుంటాయో అని విద్యార్థులకు వివరించడంతో పాటు గోల్డెన్ అవర్ చికిత్స ప్రాముఖ్యత గురించి వివరించారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ప్రభుత్వ ప్రయోజనాలు, భాదితులకు ప్రభుత్వము తరుపునుంచి వచ్చే ప్రయోజనాలు, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన ఇతర కీలక అంశాల గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు అలవర్చుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ అవగాహన కార్యక్రమం మంచి స్పందనను పొందింది, రోడ్డు భద్రతపై బాధ్యతను పెంపొందించడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

# నేడు కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఐ.ఎ.ఎస్**



నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 16, రిపబ్లిక్ న్యూస్ :-

నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో నేడు "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరించే ప్రక్రియను "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం (పిజిఆర్ఎస్)" ద్వారా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే "పబ్లిక్ గ్రివియన్స్ రెడ్రెస్సల్ సిస్టం" కార్యక్రమానికి నేటి ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు.లిఅలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఢిల్లీ రైల్వేస్టేషన్ తొక్కిసలాట ఘటన పై ఎం.పి బస్తిపాటి దిగ్భ్రాంతి



కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 16 రిపబ్లిక్ న్యూస్

ఢిల్లీ రైల్వేస్టేషన్ తొక్కిసలాట ఘటన పై కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మహాకుంభమేళాకు వెళ్లేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రైల్వేస్టేషన్ కి చేరుకోవడంతో తొక్కిసలాట చోటు చేసుకొని 18 మంది మృతి చెందడం బాధాకరమని ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానన్న ఎం.పి.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు..

# నంద్యాల జిల్లాలో పలు ప్రాంతాలలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహణ

**అసాంఘిక, సంఘ విద్రోహశక్తుల ఆట కట్టించి నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**రౌడీషీటర్లు, అనుమానిత ప్రాంతాలు, అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళల్లో విస్తృతంగా దాడులు**

**సరైన ధృవపత్రాలు లేని సుమారు 43 వాహనాలు 27 క్యాటర్ బాటిల్లు సీజ్**






నంద్యాల క్రైం, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్): నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి ఉంచి జిల్లాలోని అన్నీ సబ్ డివిజన్లలో బేతంచర్ల, కొలిమిగుండ్ల, శిరివెళ్ల, కోవెలకుంట్ల, బండి ఆత్మకూరు, ముచ్చుమర్రి మొదలగు పోలీసు స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు కార్డెన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లా పోలీసు అదికారులు ఆధ్వర్యంలో పైన తెల్పిన ప్రాంతాలలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో వారివారి పోలీసు స్టేషన్ క్యూఆర్‌టి సిబ్బంది స్థానిక పోలీసులు బృందాలుగా ఏర్పడి ఆదివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అనుమానితులు, రౌడీ షీటర్లు, నేర చరిత్ర గల వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. జిల్లాలో సరైన దృవపత్రాలు లేని సుమారు 43 వాహనాలు 27 క్యాటర్ బాటిల్లను స్వాదినం చేసుకోవడం జరిగింది. పోలీస్ అధికారులు కార్డెన్ సెర్చ్ చేసిన గ్రామాలలో గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రస్తుత నేరాలపై అవగాహన కల్పిస్తూ, ఏవరైనా చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీసు అధికారులు హెచ్చరించారు. కార్డన్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం కొనసాగుతుంటాయని పేర్కోన్నారు. ఈ విధంగా కార్డెన్ సర్చ్ ఆపరేషన్ చేయడం వలన పట్టణాలలో గ్రామాలలో ఎలాంటి నేరాలు జరగకుండా ఉంటాయని నేరాలు చేసిన వారిని పోలీసులు ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరని ప్రజలు తెలియజేస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# కర్నూలు లో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వారి 555 వ జయంతి ఉత్సవం

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 16 రిపబ్లిక్ న్యూస్**




కర్నూలు నగర తెలగ కాపు బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక గౌరి గోపాల్ హాస్పిటల్ సమీపంలో గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద శ్రీకృష్ణదేవరాయల 555 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్లు రమణమ్మ, సాంబశివరావు లు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహానికి గజమాల వేసారు. అనంతరం బలిజ సంఘం పెద్దలు అర్జా రామకృష్ణ, పత్తి ఓబులయ్య, డాక్టర్ కుళ్ళాయప్ప, భాస్కర్ బాబు కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న, రవికుమార్ మాట్లాడుతూ తన పరిపాలనా కాలంలో అనేక చెరువులు, కాలువలు తవ్వించి దక్షిణ భారతదేశాన్ని సస్యశ్యామలం గావించడమే కాకుండా అనేక దేవాలయాలు నిర్మించి సాహితీ సమరాంగణ సార్వభౌమ గా పేర్గాంచిన కృష్ణదేవరాయల వారి జన్మదినం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 16 తేదీ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. అనంతరం ఇటీవల కర్నూలు జిల్లా పోక్సో కోర్టు కు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన అడ్వకేట్ శ్రీనివాసులు ను ఘనంగా సత్కరించారు. సంఘం గౌరవ సలహాదారులు సోమశేఖర్ మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ సబ్సిడీ ఋణాల యూనిట్ల సంఖ్యను పెంచాలని, కాపు భవన్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేయాలని, బలిజ వారికి నామినేటెడ్ పోస్ట్ లలో తగిన ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ కుమార్, శైలేష్, స్వామి రెడ్డి, ఉలిందకొండ రమణ, రామిరెడ్డి, మోహన్, రామనాథ్, సహదేవుడు, ప్రభాకర్ రెడ్డి, భూపతిరావ్, ప్రకాశ్, బాలరాజు, ప్రకాశ్ బాబు, రాజు, గురుశేఖర్, అపురూప్, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, భవాని, నాగప్రసాద్, రాఘవేంద్ర ప్రసాద్, మహీపతిరావు, వేణు, గిరి, రంగనాయకులు, రంగయ్య, సురేష్, కోటేశ్వరరావు, సంజీవ్, సుబ్రహ్మణ్యం, మాణిక్యం మనోహర్, కార్తీక్, సుధాకర్, రాజేంద్ర జగదీష్, వీరేష్, యోగేశ్, వెంకట సత్యం, రవి, గోపి, శివ నాగరాజు, నాగేశ్ కుమార్, రాము, గురుమూర్తి, లక్ష్మీకాంత్, కృష్ణ, అనిమిరెడ్డి, శ్రీనివాసులు, శోభన్ బాబు, వాసు, అమర్ నాథ్, శేషు, శ్రీకాంత్, రాంమోహన్, నాగేంద్ర, మురళి, మల్లికార్జున, కళ్యాణ్, నరేష్, వాసు, పెద్దస్వామి, సుజాత, విజయలక్ష్మి, శ్రీలక్ష్మి, భారతి, బ్రాహ్మణి, జానకమ్మ, హేమలత, మంజుల, కల్పన, రాధిక, లాస్యశ్రీ, శంశాక్ మొదలగు వారు పాల్గొన్నారు,

# అనగారిన వర్గాల న్యాయం పట్ల పవన్ కళ్యాణ్ స్పందించాలి

**సుగాలి ప్రీతిబాయి కేసును ఎలా వదిలేస్తారు. -ప్రజా సంఘాల డిమాండ్**




కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 16 రిపబ్లిక్ న్యూస్

అణగారిన వర్గాలపై జరిగిన అఘాయిత్యాలపై ఊగిపోయి ప్రసంగించిన పవన్ కళ్యాణ్ ఏసీబీ వదిలేసిన కర్నూలు జిల్లా ప్రీతిబాయి కేసుకు సంబంధించి స్పందించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వై నగేష్, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ అబ్దుల్లా, రాఘవేంద్ర డిమాండ్ చేశారు.ఆదివారం కర్నూల్ నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డివైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ కెవిపిఎస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2017 లో యావత్ రాష్ట్రమే తలదించుకునేలా కర్నూల్ లో సుగాలి ప్రీతిబాయి అనే విద్యార్థినిపై అత్యాచారం హత్య ఘటనలు జరిగాయన్నారు. ఎన్ని బెదిరింపులు, అవాంతరాలు ఎదురైనా గత ఏడు సంవత్సరాలుగా తన కూతురికి జరిగిన అన్యాయంపై సుగాలి ప్రీతిబాయి తల్లిదండ్రులు పోరాటం చేస్తూనే ఉన్నారన్నారు. ప్రీతిబాయి న్యాయ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాన్ని తాను అధికారంలోకి రాకముందు అమాంతం మీదేసుకున్న జనసేనాని పవన్ కళ్యాణ్, దోషులకు శిక్ష పడేంత వరకు వదిలేది లేదని ఊగి ఊగి ఉపన్యాసాలు చెప్పారన్నారు. కానీ ఈరోజు ఏసీబీ తాను రాతపూర్వకంగా వనరులు లేని కారణంగా ప్రీతిబాయి కేసును వదిలేస్తున్నట్లు హైకోర్టుకు సమర్పించిన లేఖకు సంబందించి పత్రికల్లో రావడంతో దళిత, గిరిజన, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలన్నీ తీవ్ర ఆవేదన చెందాయన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కళ్యాణ్ కు తెలియకుండానే ఇది జరుగుతోందా అని వారు ఎద్దేవా చేశారు. దళిత, గిరిజనుల పైన రోజురోజుకు అఘాయిత్యాలు పెరుగుతున్నా వాటిపై స్పందన పాలకవర్గాల తీరు ఒకే రకంగా ఉంటుందని నిరూపిత మౌతోందన్నారు. అహంకారుల పైశాచికానికి పేదల బతుకులు చెట్లగుట్ల పాలవుతుంటే, వాటిని పరిష్కరించాల్సిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏమో గుడులు గోపురాలు తిరుగుతున్నారన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ స్పందించి సుగాలి ప్రీతిబాయి కేసులో అసలైన ముద్దాయిలకు శిక్షపడేలా చేస్తారా లేక నా మాటలు సినిమా డైలాగులు లాంటివని వదిలేస్తారా వెంటనే సమాధానం చెప్పాలన్నారు. సుగాలి ప్రీతిబాయి కుటుంబానికి న్యాయం జరిగేలా అసలైన దోషులకు శిక్షపడేలా రానున్న కాలంలో కలిసొచ్చే వారందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# నేడు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి16(రిపబ్లిక్ న్యూస్)**




సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు తమ కాలనీల్లో ఏవైనా స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకొచ్చి, పరిష్కారం పొందగలరని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని, అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## జీబీఎస్ వ్యాధిపై ఆందోళన వద్దు...

(మొదటి పేజి తరువాయి)

జీబీఎస్ వ్యాధి పట్ల ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇది అంటువ్యాధి కాదని స్పష్టం చేశారు. గులియన్ బారే సిండ్రోమ్ వ్యాధికి అన్ని ఆసుపత్రుల్లో మందులు అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపారు. ఎవరికైనా జీబీఎస్ లక్షణాలు ఉంటే డాక్టర్లు తగిన వైద్యం అందించాలని అన్నారు. జీబీఎస్ పై సీఎం చంద్రబాబు ఇప్పటికే సమీక్ష నిర్వహించారని, ప్రజారోగ్య సంరక్షణే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. జీబీఎస్ వ్యాధిపై ప్రజల్లో అపోహలు తొలగించాలని పేర్కొన్నారు

# ప్రతి ఎన్నిక పరీక్ష వంటిదే...

(మొదటి పేజి తరువాయి)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే... అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు. నేతలు క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకుని ఓటర్లను చైతన్యపరచాలని సూచించారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి 93 శాతం స్ట్రయిక్ రేట్ తో విజయం అందించారని... ప్రజల నమ్మకం నిలబెట్టుకునేందుకు నిత్యం పనిచేస్తున్నామని అన్నారు. వ్యవస్థలను చక్కదిద్ది, పాలనలో స్పష్టమైన మార్పు తెచ్చామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీల మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నామని, త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించామని చంద్రబాబు వెల్లడించారు.

# ఎన్టీఆర్ ను వెండితెరకు పరిచయం చేసిన అలనాటి నటి కృష్ణవేణి కన్నుమూత

(మొదటి పేజి తరువాయి)

'మనదేశం' సినిమాతో సీనియర్ ఎన్టీఆర్‌ను కృష్ణవేణి సినిమా రంగానికి పరిచయం చేశారు. అంతేకాకుండా లెజెండరీ సంగీత దర్శకుడు ఘంటసాలకు కూడా తొలి అవకాశం ఇచ్చిన ఘనత కృష్ణవేణిదే.పశ్చిమ గోదావరి జిల్లా పంగిడిలో జన్మించిన కృష్ణవేణి చిన్నతనం నుంచే నటనపై ఆసక్తితో నాటక రంగంలో ప్రవేశించారు. 1936లో 'అనసూయ' అనే సినిమాలో బాల నటిగా సినీ రంగ ప్రవేశం చేశారు. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. నటిగానే కాకుండా నేపథ్య గాయనిగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె పాటలు ఆ రోజుల్లో ప్రేక్షకులను విశేషంగా అలరించేవి.సినీరంగంపై మక్కువతో నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె 'మనదేశం' అనే చిత్రాన్ని నిర్మించారు. 1949లో విడుదలైన 'మనదేశం' సినిమాతోనే ఎన్టీఆర్ తొలిసారి వెండితెరపై కనిపించారు. తెలుగు సినీ పరిశ్రమకు ఎనలేని సేవలందించిన ఆమె మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటని పలువురు సినీ సెలబ్రిటీలు నివాళులర్పిస్తున్నారు. సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు నివాళులర్పిస్తూ ఆమె సినీరంగానికి అందించిన సేవలను స్మరించుకుంటున్నారు.

# చిక్కిపోయిన చికెన్

(మొదటి పేజి తరువాయి)

మరోవైపు బర్డ్ ఫ్లూ ప్రభావం లేని చోట చికెన్ కొనుగోలు దుకాణాలు తెరచినా మాంసాహార ప్రియులు ముందుకు రా వడం లేదు. చికెన్ ధరలను తగ్గించి అమ్ముతున్నా వద్దు బాబోయ్ అంటూ ముఖం చాటేస్తున్నారు. ఆదివారం సైతం తెలుగు రాష్ట్రాల్లో చికెన్ దుకాణాలు వెలవెల బోయాయి. ప్రతి ఆదివారం ఎగబడి కొనుగోలు చేసే వారంతా ఉన్న పళంగా తగ్గిపోవడంతో వ్యాపారస్తులు లబోదిబోమంటున్నా రు. మార్కెట్‌లో ప్రస్తుతం చికెన్ ధర రూ.150కి అమాంతంగా పడిపోయింది. కొన్ని చోట్ల రూ.100కే అమ్మారు. ఇదే అదునుగా మటన్ ధరలు మండిపోతున్నాయి. బర్డ్ ఫ్లూ కారణంగా మార్కెట్‌కు వచ్చే కోళ్ల సంఖ్య తగ్గిపోవడం, ఆయా దుకాణాలకు సరిపడా కోళ్లు లేకపోవడంతో వ్యాపారస్తుల పరిస్థితి దయనీయంగా మారింది. బర్డ్ ఫ్లూ లేని ప్రాంతాల్లోనే చికెన్‌ను విక్రయిస్తున్నారు. చికెన్‌ను ప్రజలు తినవచ్చని శాస్త్రవేత్తలు, వైద్యులు చెబుతున్నప్పటికీ ప్రజలు భయాందోళనతో వాటిని తినడం మానేశారు.ఈ రెండు కారణాలతో 70 శాతం చికెన్ విక్రయాలు తగ్గిపోయాయని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. బర్డ్ ఫ్లూ ప్రభావంతో మాంసాహారులు అంతా చేపలు, రొయ్యలు, మటన్‌పై మోజు పడుతున్నారు. మార్కెట్లో చేపలు, రొయ్యలు, మటన్ కొనుగోలు చేస్తున్నారు. చేపలు, రొయ్యల మార్కెట్లు రద్దీగా మారాయి. చికెన్ దుకాణాల వైపు కన్నెత్తి చూడటంలేదు. ఇంతకుముందు మార్కెట్‌లో కిలో రూ.800 ఉన్న మటన్ ధర ఇప్పుడు ఏకంగా కిలో వెయ్యి రూపాయలకు చేరిపోయింది. ఇక చేసేదేమీ లేక మాంసాహారులు మటన్ వైపు చూస్తున్నారు. గతంలో కిలో కొన్న వారంతా ఇప్పుడు దాన్ని అర కిలోకు, గతంలో రెండు కిలోలు కొనుగోలు చేసిన వారు తాజాగా కిలోకు తగ్గి కొనుగోలు చేస్తున్నారు. దీంతో మటన్ దుకాణాల వద్ద జనం కిటకిటలాడుతున్నారు. చేపల ధరలు కూడా కిలో 400 రూపాయలకు చేరాయి. ఇక సాధారణ రొయ్యలు కిలో 900 రూపాయలు పలుకుతున్నాయి. చికెన్‌ను ప్రతి వారం కొనుగోలు చేసే మధ్యతరగతి వర్గాలంతా మటన్‌ను కొనలేక మౌనంగా ఉండిపోతున్నారు.

# నలిగిన ప్రాణాలు

(మొదటి పేజి తరువాయి)

ప్రయాగ్‌రాజ్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలు 14వ నంబర్ ప్లాట్‌ఫాంపై ఉండటంతో కుంభమేళాకు వెళ్లే భక్తులు అక్కడకు చేరుకున్నారు. అయితే, కుంభమేళాకే వెళ్లే స్వతంత్ర సేనాని ఎక్స్‌ప్రెస్, భువనేశ్వర్ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆలస్యం కావడంతో వాటి కోసం వచ్చిన ప్రయాణికులు కూడా అదే సమయంలో 12, 13, 14 నంబర్ ప్లాట్‌ఫ్లాంపై ఉండటంతో ఒక్కసారిగా రద్దీ పెరిగి తొక్కిసలాట చోటుచేసుకుంది.తొక్కిసలాట ఘటనపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తొక్కిసలాటలో పలువురు మృతి చెందినట్టు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా ధ్రువీకరించారు. రద్దీని అంచనా వేశామని, అయితే అంతా క్షణాల్లో జరిగిపోయింది రైల్వే పేర్కొంది. ఈ ఘటనపై అత్యున్నతస్థాయి విచారణకు ఆదేశించినట్టు తెలిపింది.

# విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

## డాక్టర్ హరినాథ్ రెడ్డి డాక్టర్ లక్ష్మీప్రసన్నల సేవలు ప్రశంసనీయం: డాక్టర్ రవి కృష్ణ

**- 300 మందికి ఉచిత వైద్య సేవలు**

**వందమందికి ఉచిత గుండె స్కానింగ్ పరీక్షలు, అందరికీ ఈసీజీ, షుగర్ పరీక్షలు**

**మూడు లక్షల రూపాయల ఉచిత మందుల పంపిణీ**

నంద్యాల ఫిబ్రవరి 16( రిపబ్లిక్ న్యూస్) : పట్టణంలోని సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న నిర్వహణలో, నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో,ఆదివారం సాయి బాలాజీ నర్సింగ్ హోమ్ ఆవరణలో షుగరు, బిపి,గుండె జబ్బుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాల వైద్యులు సామాజిక సేవలో ఎప్పుడు ముందుంటారని, షుగరు, బిపి, గుండె, జబ్బులు



**జ్యోతి ప్రజ్వలన చేసి ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**

ముందుగానే గమనించి చికిత్స చేయించుకోవడం ద్వారా ప్రాణాపాయం తప్పించుకోవచ్చని అన్నారు. శిబిరం నిర్వాహకులు డాక్టర్ హరినాథ్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న వందలాది శిబిరాలు నిర్వహించారని, వైద్య శిబిరాలను ఒక యజ్ఞంలా నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఉచిత వైద్య శిబిరాలు తరచూ నిర్వహిస్తామన్నారు. ఇండస్ గుండె ఆసుపత్రికి చెందిన ప్రముఖ గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ జహంగీర్ గుండె జబ్బుల జాగ్రత్తలు వివరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ జహంగీర్, ఫిజీషియన్ డాక్టర్ గోపి నందన్, సీనియర్ వైద్యులు డాక్టర్ రమణారెడ్డి,ఆసుపత్రి సిబ్బంది మధు, రాజేష్,ఖాదర్ ,సుశీల ,విమల వివిధ ఫార్మా కంపెనీల ప్రతినిధులు,శిబిరంలో చూపించు కోవడానికి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

**వైద్య శిబిరం విజయవంతం**

ఈ శిబిరంలో షుగర్ వైద్యులు డాక్టర్ హరినాథ్ రెడ్డి,డాక్టర్ గోపీ నందన్,స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ లక్ష్మీప్రసన్న, గుండెజబ్బుల నిపుణులు డాక్టర్ జహంగీర్, డాక్టర్ రమణారెడ్డి పాల్గొని 300 మంది రోగులను పరీక్షించి,అందరికీ షుగర్ పరీక్షలు,ఈసీజీ,100 మందికి 2డి ఎకో గుండె స్కానింగ్ పరీక్షలు ఉచితంగా చేసి, మూడు లక్షల రూపాయల విలువైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

# గతాన్ని మరచిపోయి కొత్త జీవితానికి ముందడుగు వేయాలి

## సమాజంలో మంచి పౌరులుగా మీ పిల్ల భవిశ్యతుకు మార్గదర్శకులుగా నిలవాలి

**నంద్యాల క్రైం, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆదివారం పోలీసు అధికారులు వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు, నేర చరిత్ర గలవారికి, చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వారు ప్రస్తుత సమాజంలో కొత్త జీవితాన్ని గడుపుతూ హుందాగా జీవించాల్సిన అవసరం ఉందన్నారు. నేర చరిత్రగల రౌడీషీటర్లలో మార్పుకోసం పోలీసు శాఖ కౌన్సిలింగ్ నిర్వహిస్తుందని కావున మీరు మీ పిల్లల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని రౌడీ షీటర్ అనే పదం మీ బిడ్డల భవిష్యత్‌ను నాశనం చేస్తుందని గుర్తు చేశారు. ప్రజలను భయపెట్టడం, భూకబ్జాలు, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని



హెచ్చరించారు. మార్పు కోసం ప్రయత్నించే వారికి సమాజ సేవ చేసే అవకాశం కూడా కల్పిస్తామని, పోలీసులు రౌడీషీటర్ల నుంచి కోరుకునేది మార్పు మాత్రమేనన్నారు. తమ చుట్టు జరిగే నేరాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. పిల్లలు తమ తల్లిదండ్రులు చేసే పనిని గమనిస్తూ ఉంటాలని మీరు చేసే చట్ట వ్యతిరేక పనులు మీ పిల్లలు అనుసరిస్తే నేరస్థులుగా తయారవుతారని తెలియజేశారు. నేర ప్రవృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, మార్పు



రాకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మీపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గతాన్ని మరచిపోయి మంచి మనసుతో ముందడుగు వేయాలని అందులో వారి కుటుంబ పాత్ర చాలా ముఖ్యమని పేర్కొన్నారు. జైలులో గడిపే వారికంటే నేరాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా ఉండే వారికి కుటుంబంతో సంతోషంగా గడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

# 26న గుండ్ల బ్రహ్మేశ్వరం లో మహాశివరాత్రి ఉత్సవాలు

## భక్తులకు అటవీ అధికారులు, ఆలయ కమిటీ విజ్ఞప్తి

**బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):-** మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని నల్లమల్ల అభయారణ్యంలోని శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర క్షేత్రంలో ఈనెల 26న మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఇందులో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల జయరామిరెడ్డి, వైస్ చైర్మన్ కొరకంచి శంకర్, సెక్రటరీ తేళ్ల పూరి నారాయణ , వైస్ సెక్రెటరీ వెంకటేశ్వర్లు ట్రెజరర్ రాముడులు ఆదివారం శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి మహా శివరాత్రి ఆహ్వాన పత్రిక పంపిణీ చేశారు.

ప్రకృతి రమణీయతల మధ్య షో బిల్లుతో నల్లమల్ల అడవిలో ప్రసిద్ధిగాంచిన అతి పురాతన శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం ఎంతో విశిష్టత కలిగిందని తెలిపారు. మహాభారత కురుక్షేత్ర సంగ్రామం తర్వాత ద్వాపరయుగ చిరంజీవి గురు పుత్రుడు అశ్వద్ధామ ప్రతిష్ఠించిన శ్రీ వీరభద్ర స్వామి, శ్రీ ఆంజనేయస్వామి, నవగ్రహముల గల ఆలయములో ఇక్కడ ప్రసిద్ధి. శ్రీ బ్రహ్మేశ్వరుని కోవెలతో పాటు రాజరాజేశ్వరి అమ్మవారు ఇక్కడ కొలువై ఉన్నారు. అలాగే శ్రీకృష్ణ పరమాత్మ ఆదేశానుసారం ద్రౌపది అంగీకారంతో గుండ్లకమ్మ నది జన్మస్థల తీరాన నల్లమల్ల మహాగోరారన్యంబున తపస్సు చేసి ప్రతిష్టింపబడిన శివలింగం, చాళుక్య రాజుల కాలంలో ఈ క్షేత్రం ప్రసిద్ధి పొందిందని ఇక్కడ శిలా శాసనాల వల్ల తెలుస్తోందని కమిటీ సభ్యులు తెలిపారు. కాగా 26, 27న జరిగే మహాశివరాత్రి ఉత్సవాల్లో భక్తులు



**శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయం**

పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

**గుండ్ల బ్రహ్మేశ్వరం వెళ్లే భక్తులకు ఉచిత వాహన సౌకర్యం**

మహాశివరాత్రి ఉత్సవాలకు గుండ్ల బ్రహ్మేశ్వరం కాలీ నడకన వెళ్లే భక్తుల కోసం చిన్నదేవలాపురం, నారాయణపురం గ్రామాల ప్రజల సహకారంతో ఉచిత వాహన సౌకర్యం కల్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. క్షేత్రానికి నడిచి వెళ్లే భక్తుల కొరకు 26 వ తేదీన ఉదయం నుంచి నారాయణపురం నుండి నల్లమల్ల అభయారణ్యంలోని కొండమొత్త వరకు ట్రాక్టర్ సదుపాయం ఏర్పాటు చేయడమైనదని వారు తెలిపారు. అక్కడి నుంచి కేవలం 10 కిలోమీటర్లు మాత్రమే నడుచుకుంటూ వెళ్లాల్సి ఉంటుందన్నారు. తిరుగు ప్రయాణంలో కొండముత్తు నుండి నారాయణపురం వరకు మళ్లీ ఉచిత వాహన సౌకర్యంతో పాటు భోజన సదుపాయం కల్పించినట్లు వారు తెలిపారు.

**అడవిలో నిప్పు పెట్టరాదు - అటవీ అధికారులు**

శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర ఆలయం నల్లమల్ల అభయారణ్యం



**గుండ్ల బ్రహ్మేశ్వరంలో ఉత్సవ మూర్తుల దృశ్యం**

కావడంతో అక్కడికి వెళ్లే భక్తులు అటవీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అటవీ అధికారులు బండి ఆత్మకూరు రేంజర్ నాసిర్ ఝా, గుండ్ల బ్రహ్మేశ్వరం రేంజర్ ఉదయ్ లు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా భక్తులు అడవికి నిప్పు పెట్టడం, వణ్యప్రాణులకు హాని కలిగించడం, బాణాసంచ పేల్చడం, పెద్దగా సౌండ్ చేస్తూ వెళ్లడం వంటి పనులు చేయరాదన్నారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ ను అడవిలోకి తీసుకు వెళ్ళరాదన్నారు. అలాగే పేలుడు పదార్థాలు అడవిలోకి తీసుకువెళ్తే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. వీరితోపాటు ఆలయ కమిటీ సభ్యులు అటవీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని భక్తులకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నారు. అటవీ అధికారుల ప్రత్యేక అనుమతితో ప్రతి ఏటా మహాశివరాత్రి ఉత్సవాలు ఇక్కడ నిర్వహించడం జరుగుతుందని వారు చెప్పారు. అయితే మహాశివరాత్రి ఉత్సవాలతో పాటు అటవీ సంరక్షణ మన బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరూ అటవీ నిబంధనలకు విఘాతం కలిగించకుండా సహకరించాలని వారు కోరారు.

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై కీలక ప్రకటన చేయనున్న ఏపీ ప్రభుత్వం

**త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు**
**ఈ సమావేశాల్లో సచివాలయ ఉద్యోగులపై ప్రకటన చేసే అవకాశం**

అమరావతి,ఫిబ్రవరి 16, (రిపబ్లిక్ న్యూస్):- ఏపీలో గత ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను, వాలంటీర్ల నియామకాలు జరిపిన సంగతి తెలిసిందే. ఎన్నికల ముందు వాలంటీర్లు పెద్ద సంఖ్యలో రాజీనామాలు చేయడంతో, ఇప్పుడు వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులను ప్రభుత్వంలోని ఇతర శాఖల్లోకి తీసుకోవాలన్న ప్రతిపాదన ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చాక... మూడు కేటగిరీల కింద సచివాలయాలకు కేటాయించిన ఉద్యోగులు పోను, ఇంకా 40 వేల మంది ఉద్యోగులు మిగిలినట్టు తెలుస్తోంది. వారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి తీసుకునేందుకు కసరత్తులు జరుగుతున్నాయి. త్వరలోనే ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనుండగా... ఈ సమావేశాల్లో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుంది. ఈ నేపథ్యంలో, రేపు (ఫిబ్రవరి 17) మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘాలతో సమావేశం కానున్నారు. ఆయా సంఘాల నుంచి వినతులు, సూచనలు స్వీకరించనున్నారు. దీనిపై నివేదిక రూపొందించనున్నారు. ఈ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో ప్రకటన ఉంటుంది.

# వాల్మీకి బోయ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనం.



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 16 రిపబ్లిక్ న్యూస్** స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్ లోని ఫంక్షన్ హాల్ నందు ఈరోజు ఉదయం ఏపీ వాల్మీకి అడ్వకేట్స్ అసోసియేషన్ జేఏసీ ఆధ్వర్యంలో వాల్మీకి బోయ ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా ఎమ్మెల్సీ బి.టీ నాయుడు, వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ డా.మధుసూదన్, ఆదోని కూటమి ఎమ్మెల్యే డా.పార్థసారథి, తెదేపా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదోని కూటమి ఎమ్మెల్యే డా.పార్థసారథి మాట్లాడుతూ వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ కోసం చేపట్టాల్సిన కార్యాచరణపై పలు సూచనలను ఆయన న్యాయవాదులకు తెలిపారు. అనంతరం బి.టీ నాయుడు మాట్లాడుతూ గతంలో వాల్మీకులలో చైతన్యం తేవడం కోసం సింహ గర్జనలు చేశాం అని అన్నారు. అంతకుముందు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించడం పై పలు బార్ అసోసియేషన్ ల న్యాయవాదులు చర్చించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు నాగభూషణం,భవాని శంకర్,భాస్కర్ నాయుడు, వీరేష్,ఆనంద్, మద్దిలేటి,స్వాములు, ఎన్ రాజేష్,బి వెంకటేశ్వర్లు, భరత్, రవి,పద్మావతి, సంజమ్మ,శిల్ప, శ్రీలత, వరలక్ష్మి,శశి రేఖ, పలు బార్ ల న్యాయవాదులు పాల్గొన్నారు.

# పందిపాడు ఇందిరమ్మ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత్ర రెడ్డికి వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు



కల్లూరు : ప్రతినిధి ఫిబ్రవరి 16 రిపబ్లిక్ న్యూస్ కర్నూలు జిల్లాలోని కల్లూరు మండలం, ఇండస్ట్రియల్ ఎస్టేట్,శ్రీ గోడల హనుమంతురాయుడు ప్రాంతం పందిపాడు ఇందిరమ్మ కాలనీవాసులు కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ శనివారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా కాలనికి కనీసం రోడ్లు,నీరు,వీధిలైట్లు, కాలువలు వంటి సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో బయటకు రాలేక పనులకు వెళ్లలేకపోతున్నట్లు చెప్పారు. అలాగే తాగడానికి నీళ్ల కోసం మూడు కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని పేర్కొన్నారు. కాలనిలో విషపురుగులు తిరుగుతున్నాయి ఎంతో భయభ్రాంతులకు గురవుతున్నామని వారు తెలిపారు. వినతిపత్రం స్వీకరించిన అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే రోడ్లు నీళ్లు,అన్ని సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కర్నూలు మున్సిపల్ సెక్షన్ ఇంజనీర్ కి ఫోన్ చేసి కాలనీలో సమస్యలు పరిష్కారించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాము,నాగేంద్రుడు, పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈనెల 19వ తేదీన జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలపండి

## వాపక్షాల పిలుపు.

**కర్నూలు ప్రతినిధి జనవరి 16 రిపబ్లిక్ న్యూస్:** కర్నూలు...కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ప్రజావ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలు తిరస్కరించాలని ఫిబ్రవరి 14 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో ఫిబ్రవరి 19వ తేదీన అన్ని పట్టణ,మండల కేంద్రాల్లో నిరసనలు తెలియజేయాలని బి.గిడ్డయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్లో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సంపన్నులకు రాయతులిస్తూ పేద ప్రజలపై మోయలేని భారాన్ని వేసిందని వారు తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా,వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు, విభజన హామీల మాట ఒకటి కూడా లేదని, కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణం గురించి కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటికరణ ఆపుతామని గాని బడ్జెట్ ప్రసంగంలో లేకపోవడం ఆంధ్ర రాష్ట్రానికి తీరని ద్రోహం కేంద్ర ప్రభుత్వం చేసిందని వారు తెలిపారు. కానీ కళ్ళుండి చూడలేని గుడ్డివానిలా, చెవులుండే వినలేని చెవిటి వానిలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు ఘాటుగా విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు రాబట్టడంలో వైఫల్యం చెందిందని వారు తెలిపారు. రాష్ట్రానికి రావలసిన నిధులు రాబట్టడానికి, అడగడానికి చేతగాని ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉందని వారు ఎద్దేవా చేశారు. అందుకోసం ప్రజలు ఈ రాష్ట్రానికి రావలసినది నిధులు రాబట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం తన బడ్జెట్ సవరణలు చేపట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేయాలని వారు కోరారు. ఈ ప్రభుత్వాలపైన ఒత్తిడి తీసుకురావడం కోసం వామపక్షాలు ఫిబ్రవరి 19 వ తేదీన పట్టణ,మండల కేంద్రాల్లో చేపట్టే నిరసన కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# నేడు కీలక పనులకు మంత్రి శంకుస్థాపన

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 16రిపబ్లిక్ న్యూస్
కర్నూలు నగరానికి సంబంధించి కీలకమైన అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి. భరత్, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరి, నగర మేయర్ బి.వై. రామయ్య, ఎమ్మెల్యేలు గౌరు చరిత, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 11 గంటలకు అశోక్ నగర్ నీటి శుద్ధి కేంద్రం వద్ద నగరంలో నీటి ఆధునిక వ్యవస్థ నిర్వహణకు సంబంధించి రూ.4.62 కోట్లతో సూపర్‌వైజరీ కంట్రోల్ అండ్ డేటా అక్విజిషన్ (స్కాడ) నిర్వహణ కేంద్రం, అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 3 శుభ్రం చేసే యంత్ర వాహనాలను ప్రారంభించనున్నారు. అలాగే 22.00 కోట్ల రూపాయలతో జగన్నాథ గట్టుమీద నూతనముగా ఏర్పడిన I.I.I.T.DM కాలేజీకు తాగునీరు సరఫరాకు సంబంధించి వీకర్ సెక్షన్ కాలనీ పుచ్చులపల్లి సుందరయ్య పార్క్‌లో శంకుస్థాపన చేయనున్నారు.

# శ్రీనిధి లోన్లు మంజూరు చేయాలని వినతి -ఐద్వా



**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 16 రిపబ్లిక్ న్యూస్:**కర్నూల్ నగరంలో ఉన్న ఎస్ హెచ్ జి లకు శ్రీనిధి లోన్లు మంజూరు చేయాలని ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెప్మా ఏఓకి ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అరుణ ఎన్ అలివేలు జిల్లా నాయకులు కేఎస్ పద్మ కిరణ్మై శ్యామల తదితరులు కలిసి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా గతంలో ఉన్న సమృద్ధి పొదుపులను బేస్ చేసుకుని ఈ లోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలో ఎస్ హె జీ ల డిపాజిట్ల రూపంలో ఇప్పటికే 8 వేల రూపాయల వరకు శ్రీనిధి బ్యాంకు లో ఉన్నది. కనుక వాటిని ఆధారంగా చేసుకొని శ్రీనిధి లోన్లు ఇవ్వాలని కోరారు.

# రిజిస్టార్ కార్యాలయంలో అవినీతి తిమింగళాలు

- నెలకు లక్షల్లో అక్రమ సంపాదన
- కోట్లకు మించి సబ్ రిజిస్టర్ల ఆస్తులు
- ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్
- కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తులదే హవా
- కర్నూలు, కల్లూరు కార్యాలయాల్లో ఇంచార్జ్ సబ్ రిజిస్టార్లు




**కర్నూలు బ్యూరో, ఫిబ్రవరి 14 ( రిపబ్లిక్ న్యూస్ ):**

కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్టార్ కార్యాలయం లో అవినీతి తిమింగలాలు రాజ్యం ఏలుతున్నాయి. ఈ కార్యాలయాల్లో సబ్ రిజిస్టార్లుగా ఎవరు వచ్చిన వారి సంపాదన మాత్రం నెలకు లక్షల్లో ఉంటుందన్న విమర్శలు గుప్పు మంటున్నాయి. అందుకే ఎంత లంచం అయినా ఇచ్చి ఇక్కడికి పోస్టింగ్ వేయించుకుంటారు. అతి తక్కువ నెలలు గడవక ముందే వారి సంపాదన లక్షల్లో ఉంటుంది అని చర్చ కొనసాగుతుంది. అక్కడ ప్రతి పనికి ఒక రేటు ఫిక్స్ చేసి తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇక్కడ ప్రవేట్ వ్యక్తులదే ఇస్తారాజ్యాంగా మారింది. అధికారుల కంటేముందుగా వీరు రేటు నిర్ణయం చేస్తారు అని చర్చ కొనసాగుతుంది. అంత కరెక్ట్ గా ఉన్న కూడా అక్కడ వారు చెప్పిన రేటు ముడుపులుగా చెల్లిచుకోవాలి. లేకుంటే ఎదో ఒక తిరకాసు పెట్టి డాకుమెంట్ ను రిజిస్టర్ కు అనుమతి ఇవ్వరు. చేసేది ఏమి లేక కొనుగోలు దారులులు అడిగినంత ముడుపులగా ఇవ్వక తప్పడం లేదు. కర్నూలు, కల్లూరు కార్యాల యాల్లో ఇంచార్జ్ సబ్ రిజిస్టార్లు పని చేస్తున్నారు. ఇక్కడ పని చేస్తే చాలు ఆస్తులు అమంతంగా కోట్లకు పెరిగి పోతాయని తెలుస్తుంది. జిల్లాలో 24 సబ్ రిజిస్టార్ కర్యాలయాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా నంద్యాల కు డిమాండ్ ఎక్కువ. రెండవది కర్నూలు, కల్లూరు మూడవ స్థానంలో ఉంటాయి. ఇక్కడ రిజిస్టేషన్ లు కూడా ఎక్కువ. సబ్ రిజిస్టార్లు గా పనిచేసేందుకు పోటీ పడతారు. ఎందుకు అంటే ఆదాయం లక్షల్లో ఉంటుంది. ఈ పోస్టుకు కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్టార్ గా రావాలంటే 65 లక్షలు ఇస్తే చాలు పోస్ట్ గ్యారెంటీ. ఇక నంద్యాల సబ్ రిజిస్టార్ పోస్టుకు ఎక్కువ డిమాండ్ ఉంటుంది. చుస్తే దిమ్మ తిరిగి పోతుంది. అక్షరాలా కోటి రూపాయలు ఇస్తేనే నంద్యాల సబ్ రిజిస్టార్ పోస ఇస్తారు అని అక్కడ పని చేస్తున్న కొంత మంది చెప్పకనే చెబుతున్నారు. ఇక్కడ కర్నూలు కంటే ఎక్కువ డబ్బు వస్తుందని అని చర్చ కొనసాగుతుంది. అందుకే ఒకవేళ లంచం తీసుకుంటూ సస్పెండ్ అయినా కేవలం నెల రోజుల్లో తిరిగి పోస్ట్ దక్కించు కుంటారు. ఇది ప్రస్తుతం జెరుగుతున్నదే.

## స్టాంప్ వెండర్ల ఇష్టా రాజ్యం



రిజిస్టార్ కార్యాలయం వద్ద స్టాంప్ వెండర్లు ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. అధికారుల అండదండలతో ఇష్టం వచ్చిన రేట్లకు స్టాంపులు విక్ర ఇస్తున్నారు. 100 రూపాయల స్టాంప్ ఏకంగా 400 రూపాయకు విక్రస్తున్నారు. అవసరం బట్టి 5 వందలకు అమ్ముతారు. 50రూపాయలు, 20 రూపాయలు, 10 రూపాయలు స్టాంపులకు ఎక్కువ డిమాండు ఉంది. ఈడిమాండ్ బట్టి ఎక్కువ రేట్లకు ఇస్తారు. ఇందుకు ప్రధాన కారణం ఉంది. రిజిస్టార్ కా ర్యాలయం లో స్టాంపులు విక్రయించే ష రాఫ్ కు 100 రూపాయల స్టాంప్ వెండర్ కు ఇవ్వాలి అంటే వందకు వంద ఇవ్వాలి. అలా ఇస్తే బయట ఎంతకు అయినా వారు వెండర్ అమ్ముకోవచ్చు. అందుకు అక్కడ షరాఫ్ కు ముడుపులు చెల్లిస్తారు.

## రెండు నెలలుగా కార్యాలయంలో స్టాంప్ విక్రయాలు లేవు

గత రెండు నెలలుగా రిజిస్టార్ కార్యాలయం( షరాఫ్) స్థాపంపులు విక్రయించే రూమ్ లో విక్రయాలు జరగడం లేదు. దీంతో స్టాంప్ కొనుగోలు దారులు ఇబ్బంది పడుతున్నారు. ఎక్కువ ధరకు స్టాంప్ వెండర్ల వద్ద కొనుగోలు చేయక తప్పడం లేదు. గత ప్రభుత్య హయామ్ లో అసలు స్టాంపులు రిజిస్టార్ కార్యాలయం కు సరఫరా నిలిపి వేశారు. స్టాంప్ వెండర్లుకు మాత్రం స్టాంపులు వచ్చేవి. తెలుగు దేశం ప్రభుత్యం వచ్చాక కా ర్యాలయాలకు స్టాంపులు మళ్ళీ విడుదల చేసింది. స్టాంప్ వెండర్లకు మేలు చేసేందుకు విక్రయాలు చేయడం లేదని విమర్శిస్తన్నారు. షరాఫ్ స్వలాభం కోసం ఇలా చేస్తున్నారు. రిజిస్టార్ కార్యాలయం లో అక్కడ అందరూ దొంగలే. స్టాంప్ వెండర్ల నుండి ఆదాయం బాగానే ఉంది.

## రాయల సీమ జిల్లాలకు కర్నూలు లోనే కౌన్సిలింగ్


రాయలసీమ జిల్లాలైన కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులకు కర్నూలు లోనే కౌన్సిలింగ్ జరుపుతారు. ఎక్కడికి పోస్టింగ్ కావాలన్నా అక్కడికి ఇక్కడ నుండి ఓకే చేస్తారు. అమరావతికి లిస్ట్ వెళుతుంది. ఇక్కడ అంత సెట్ అయ్యాక పేర్లు ఓకే చేసిన వారికే పోస్ట్ దక్కుతుంది. అంటే అన్ని లావాదేవీలు ముందుగానే చేసుకుంటారు. అటెండర్ స్థాయి నుండి సబ్ రిజిస్టార్ స్థాయి వరకు ఇక్కడే పోస్టు నిర్ణయమ్ అవుతాయని తీసుస్తుంది.

## కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్టార్ కార్యాలయం లో అక్రమంగా వసూళ్లు ఇలా

కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్టార్ కర్యాలయాల్లో ఆస్తులు కొనుగోలు దారులు తాము కొనుగోలు చేసిన ఆస్తులు రిజిస్టర్ చేయించుకోవాలంటే అక్కడ అంత సరిగా ఉన్నా ముడుపులు ఇచ్చుకోవాలి. లేకుంటే ఎదో ఒక తిరకాసు పెడతారు. ఒక్కో దానికి ఒక రేటు ఉంటుంది. ఇక్కడ అవినీతి నిరోధక శాఖ కూడా అడపా దడప దాడులు చేస్తున్నారు అన్న విమర్శలు ఉన్నాయి. ఇందుకే అక్కడ పనిచేసే వారికి భయం లేకుండా ముడుపులు తీసుకుంటున్నారన్నారని విమర్శలు ఉన్నాయి.


## ఎలాంటి ఆస్తులు అయినా రిజిస్టర్ కావాలంటే ముడుపులు ఇలా ఇవ్వాలి

భూములు అయినా ఇండ్లు ప్లాట్లు ఏది రిజిస్టర్ చేయించుకున్న వారు మార్కెట్ విలువకు ఉదాహరణకు 10 లక్షల విలువ ఉన్న ఆస్తి కి 4 వేల రూపాయలు ఇవ్వాలి లక్షలు పెరిగే కొద్దీ సబ్ రిజిస్టార్ కు పండుగే. ఎలాంటి తాకరార్లు లేకున్నా ఇవ్వాలిసిందే. ఒక వేళ ఏదయినా పొరపాటు ఉండి సవరించి రిజిస్టర్ చేయాలి అంటే సెంట్ ప్లాటుకు 30 వేలు ఇవ్వాలిసి ఉంటుంది. అదేవిదంగా వసూలు చేస్తున్నారని కొనుగోలు దారులు ఆవేదన చెందుతున్నారు. ఇక రికార్డ్ రూమ్ లో చేతితో రాసిన ఈసీ తీసుకోవాలంటే ప్రభుత్య ఫీజు 3 వందలు ఇక్కడ ఏడాదికి 200 వందలు తీసుకుంటారు. అంటే 10 సంవత్సరాలకు రెండు వేలు ఇవ్వాలి. కంప్యూ టర్ సెక్షన్ లో చెక్ స్లిప్ తీసుకోవాలంటే 500 రూపాయలు అమ్మిన వారు ఎక్కువ అయితే 1000 ఇవ్వాలి అని వాపోతున్నారు. కొత్త సొసైటీ కి ఫర్మ్ రిజిస్టేషన్ కు ఫీజు కట్టిన 3 వేలు చెల్లించాలి. సొసైటీ రేనివల్ కు 1500 ఇవ్వాలి అని వాపోతున్నారు.



## ఈసీ లకు, నకలుకు ఇలా

ఆస్తి ఎవరి పేరు మీద ఉందో తెలుసుకునేందుకు ఈసీ తీస్తారు. ఈ విధంగా ప్రభుత్య ఫీజు 350 రూపాయలు ఉంది. అయితే 600 రూపాయలు వసూలు చేస్తారు అని వాపోతున్నారు. నకలు తీసుకోవాలంటే 350 రూపాయలు ఇక్కడ 600 వసూలు చేస్తున్నారు అని వాపోతున్నారు. మ్యారేజ్ సర్టిఫికెట్ తీసుకోలి అంటే ఫీజు 600 వందలు కట్టాలి ఇక్కడ సరాసరి 4వేలు ముక్కు పిండి వసూలు చేస్తున్నారని అంటున్నారు. రిజిస్టార్ కార్యాలయమంటేనే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని ప్రజలు విమర్శిస్తున్నారు.



## ఇక స్వీయ సవరణ దస్తావేజు పొరబాటుకు

స్వీయ సవరణ దస్తావేజు లో ఒక వేళ తప్పులు జేరిగితే కొన్న వారు సవరణ చేసుకోవచ్చు. ఈ వెసులు బాటు సరి చేసునవచ్చని ప్రభుత్యం జీవో కూడా విడుదల చేసింది. ఇది ఉచితంగా చేసుకోవచ్చు. కానీ అవగాహన లేని వాళ్ళు ఆస్తి విలువకు భయపడి అక్కడ వాళ్ళు అడిగింత చెల్లించి సవరణ చేసుకుంటున్నారు. ఆస్తి లక్షలు దాటితే లక్ష వరకు వసూలు చేస్తున్నారని తెలిసింది. ఆయకం దస్తావేజుకు ఆస్తి విలువకు రెండు శాతం ఇవ్వాలి అని చెబుతున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com